ANDHRA BHOOMI Phone: Editorial — 74005
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd H 309

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44 00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాలియల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం ప్ర.)

సంపుటి 7 : సంచిక 92 ★ సికిందరాబాద్ 2-1-1967 సోమవారం ★ 4 పేజీలు. 10 పైసలు

పోలీసులు, జనం ఘర్షణవల్ల కలకత్తా టెస్టు రెండవరోజు ఆటరద్దు

అధికంగా టిక్కెట్లు అమ్మినఫలితంగా రెండుగంటలుఅల్లరి,దహనకాండ

200 మందికిగాయాలు: సైనికులసహాయంతో పరిస్థితి అదుపుదల: దర్యాప్తునకు ఏర్పాట్లు

కలకత్తా, జనవరి 1 (యు ఎన్ ఐ, పి.టి ఐ)

ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో ఆగ్రహావేశులైన ప్రజలకు,పోలీసులకు మధ్య చెలరేగిన తీవ్ర సంఘర్షణల ఫలితంగా ఇండియా వెస్టిండీస్ జట్టుల మధ్య జరుగుతున్న టెస్ట్‌మాచ్ రెండవ రోజు ఆటను రద్దు చేయవలసివచ్చింది

నేటి ఉదయంఆట ప్రారంభం గావటానికి కొలదిసేపు ముందుగా ప్రజల సమూహం స్టేడియంలో తొరవడి ప్రేక్షకుల కమర్చిన స్థానాలను తగలపెట్టారు పెవిలియన్లపై దాడిచేశారు. ప్రజలను అదుపులో పెట్టడానికి పోలీసులు లాఠీఛార్జీలు కాష్పవాయు ప్రయోగం జరిపినా లాభం లేకపోవటంతో సైన్యాన్ని సహాయానికి రప్పించడం జరిగింది.

కొట్లాటలలో 53 మంది పోలీసులతో సహా మొత్తం 200 మందికి పైగా గాయాలు తగిలాయని అనుపత్రికి అధికారులు చెప్పారు. 18 మంది పోలీసు అధికారులను ఆసుపత్రిలో చేర్పించారు మిగిలినవారికి ప్రథమచికిత్సచేసి పంపివేసారు.

ఈడెన్ గార్డెన్స్‌కు అపారనష్టం కలిగింది. ఆట కొనసాగించడం ఇక సాధ్యం కాకపోవచ్చునని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వాధికారులకు క్రికెట్ కంట్రోల్ బోర్డు అధికారులకుమధ్య చర్చలు జరుగుతున్నాయి. వెస్ట్‌ఇండీస్ జట్టుకు ఆట కొనసాగించవలసినదిగా నచ్చచెప్పడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

క్రికెట్ ఆటకు రేపే (జనవరి 2వ తేదీ) విరామ దినంగా ప్రకటించారు. ఆట కొనసాగించడంపై రేపు మధ్యాహ్నం నిర్ణయం గైకొంటారు.

సమగ్ర దర్యాప్తునకు ప్రభుత్వ నిర్ణయం

నేటి ఉదయం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన "దురదృష్టకర సంఘటన"లపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేన్ పత్రికలకు చెప్పారు.

క్రికెట్ టెస్ట్ మ్యాచ్ పూర్తి కావడంతోనే దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేయగలమని అధికారులు అనధికారులు కూడా దర్యాప్తు సంఘంలో ఉంటారని ఆయన చెప్పారు.

టికెట్లు అధికంగా అమ్మారనడంలో నంతేహంలేదని ఆట కొనసాగే పక్షంలో ఇక రోజు వారీ టికెట్లు అమ్మడం జరగబోదని ముఖ్య మంత్రి చెప్పారు

టికెట్లు కొన్న వారందరికీ ఆట చూడటానికై సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు గైకొంటున్నారని కూడా ఆయన చెప్పారు

పరిస్థితి అదుపుదల

ఉదయం కొట్లాటలు జరిగినప్పుడు కాష్పవాయు పొగ తెరల నుండి, అల్లరి గుంపులనుండి తప్పించుకోవటానికై ఉభయ జట్టులకు చెందిన ఆటగాళ్లు చెల్లాచెదరుగా పరుగెత్తిపోవటం కనిపించింది.

పత్రికలకు పోలీసులకు స్టేడియం

(మిగతా 2వ పేజీలో)

ప్రతిపక్షాలకు ఒక విధానమే లేదని ప్రధాని విమర్శ

కాంగ్రెస్ పార్టీ, జనవరి 1 (పి టి.ఐ)

కాంగ్రెస్‌పట్ల ద్వేషంతప్ప ప్రతిపక్షాలకు ఒక విధానమంటూ లేదని నేడు ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిశితంగా విమర్శించారు

ఏ ఆదర్శాలకైతే పలువురు ఆత్మత్యాగం చేసారో వాటి సాధనకు ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించాలని ఆమె అన్నారు.

దేశంలో అరాచక పరిస్థితిని కల్పించయత్నించే వారిని ప్రతిఘటించాలని కార్యకర్తలకు ఆమె విజ్ఞప్తి చేసారు. గత ఇరవై సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ఎన్నో మంచి పనులు చేసింది. కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసిన మాట నిజమే వాస్తవమే అయితే కాంగ్రెస్ విధానాన్ని వివరించేటప్పుడు కార్యకర్తలెవరూ అపహాస్యానికు విచారం ప్రకటించనవసరంలేదు. మరింత అధికంగా త్యాగం చేయడం ఉత్పత్తి పెంచడమే దేశ సమస్యల పరిష్కారానికి మార్గమని ప్రధాని అన్నారు

దేశ ఆర్థికాభివృద్ధి పట్లు యువకులు శ్రద్ధవహించాలని ఉపరాష్ట్రపతి ఉద్బోధ

నగరంలో పారిశ్రామిక ప్రదర్శనం ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 1

దేశ ఆర్థిక పురోభివృద్ధి లక్ష్యాల సాధనకు జరిగే కృషిలో యువకులు పాల్గొని ఎక్కువగా శ్రద్ధతీసుకోవాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు యువకులకు సలహా ఇచ్చారు.

నగరంలో ప్రతి యేటా జరిగే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనాలకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ హుస్సేన్ పైవిధంగా అన్నారు.

జాతీయ జీవనమంటే రాజకీయ జీవితం కాదని, జాతీయ ప్రయోజనాలకు వ్యక్తిగత ప్రయోజనాలు, వర్గ ప్రయోజనాలు అడ్డు రాకూడదని ఉపరాష్ట్రపతి అన్నారు.

ప్రదర్శనం నిర్వాహకుల కృషిని ఆయన ప్రశంసిస్తూ,దేశంలో తొలి కాలికల పాలిటెక్నిక్ స్థాపించిన మహత ప్రదర్శన నిర్వాహక మండలికే దక్కినదని అన్నారు

ప్రదర్శన ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూపారిశ్రామిక ప్రదర్శనల నిర్వహణ వల్ల రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు అనుకూల వాతావరణం ఏర్పడినప్పటికి రాష్ట్రం పురోభివృద్ధి చెందలేదని అన్నారు.

ఎగ్జిబిషన్ సొసైటి అధ్యక్షులు శ్రీ అక్బర్ అలీ ఖాన్ అతిథులకు సభ్యులకు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి వందన సమర్పణ చేసారు

విమానాశ్రయంలో స్వాగతం

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఢిల్లీనుండి విమానంలో నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ చైర్మన్, నగర మేయర్ ప్రభృతులు ఉపరాష్ట్రపతికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ఉపరాష్ట్రపతి రేపు ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెడతారు

ముషీరాబాద్ నుండి సత్యనారాయణరెడ్డిపోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 1

నగరంలోని ముషీరాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో తమపార్టీ అభ్యర్థిగా వి.పి.టి.యు.సి ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డినిపోటీ పెట్టాలని మితవాద కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించినది.

మల్‌కాపేట అసెంబ్లీ నియోజక వర్గం నుండి కూడా తమ అభ్యర్థిని నిలబెట్టే విషయాన్ని పార్టీ పరిశీలిస్తున్నది

నగరంలో ఐ.టి.ఐ. భవనాలకు నేడు శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 1

అరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే పారిశ్రామిక శిక్షణ కేంద్ర భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రేపు పాయంత్రం 5 గంటలకు శంకుస్థాపన చేస్తారు.

బేగంపేట పోలీసు స్టేషన్ ఎదుట ఆ భవనాన్ని నిర్మిస్తారు

ఆ ఉత్సవ సభకు కార్మిక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మరి కోటి రుణ సహాయం

న్యూఢిల్లీ జనవరి 1 (పి టి ఐ)

1966-67 వ సంవత్సరంలో నాగార్జునసాగర్ నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించడానికిగాను ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖనోటిరూపాయల మేరరుణ సహాయం మంజూరుచేసింది.

నూటికి సంవత్సరానికి 5 రూపాయల ముప్పావలా చొప్పున దానికివడ్డీచెల్లించవలసి ఉంటుంది

వచ్చే జూన్‌నుండి నీటి వాడకం

గుంటూరు జనవరి 1 (పి.టి.ఐ)

వచ్చే జూన్ నెలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి సాగుబడికై నీటిని వదలనున్నట్టు ముఖ్య మంత్రి బ్రహ్మానంద రెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆదోనినుండి పోటీకి టి.జి.ఎల్. తిమ్మయ్యకు కాంగ్రెస్ టికెట్

న్యూఢిల్లీ, జనవరి 1 (పి టి.ఐ)

ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని అసెంబ్లీ నియోజక వర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ టి.జి.ఎల్. తిమ్మయ్య పోటీ చేస్తారని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నేడిక్కడ ప్రకటించినది.

ఈ నియోజకవర్గం నుండి పోటీచేసే అభ్యర్థి ఎంపిక ఇంతకు పూర్వమే జరిగినప్పటికీ దానిపై నేడే ప్రకటనచేసారు

ఈ అసెంబ్లీ నియోజకవర్గం కర్నూలు నియోజకవర్గం నుండి లోక్ సభకు పోటీ చేస్తున్న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీడి. సంజీవయ్య నియోజకవర్గంలోకివస్తుంది

ప్రధాని ఇందిర లక్నో రాక

లక్నో జనవరి 1 (పి.టి ఐ)

ప్రధాని ఇందిరాగాంధీ ఢిల్లీనుండి నేడు ఉదయం ఇక్కడికి విమానంలో వచ్చారు. వెంటనే ఆమె రామ్‌జరేలికి పయనమై వెళ్ళారు.

హనోయ్‌పై దాడుల నిలిపివేతకు అమెరికా నిరాకరణ

ఉథాంట్ విజ్ఞప్తికి గోల్డ్‌బర్గ్ సమాధానం

ఐక్యరాజ్య సమితి, జనవరి 1 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులను బేషరతుగా నిలిపి వేయవలసిందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన విజ్ఞప్తిని అమెరికా నిరాకరించింది

ఉథాంట్‌కు సమాధానంగా అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు ఆర్థర్ గోల్డ్‌బర్గ్ వ్రాసిన లేఖలో పైవిధంగా స్పష్టంచేశారు. అవకలపక్షం నుండి కూడా నిర్దిష్టమైన హామీలు కావాలని గోల్డ్‌బర్గ్ కోరారు.

అయితే వియత్నామ్‌లో పోరాటాన్ని ఆలస్యమొందించే యత్నాలు కొనసాగించవలసిందని ఆయన ఉథాంట్‌కు మాచించారు.

ఉథాంట్ విజ్ఞప్తి భద్రతామండలి అధికార పత్రంగా జారీఅయిన పాలుగంటలలోగానే గోల్డ్‌బర్గ్ లేఖ వెలువడినది

వియత్నామ్‌లో యుద్ధవిరమణ సాధనకై అవసరమని భావించిన చర్యలను గైకొనవలసిందని డిసెంబర్ 18 న గోల్డ్‌బర్గ్ చేసిన విజ్ఞప్తికి సమాధానంగా బాంబు దాడులను విరమించవలసిందని ఉథాంట్ అమెరికాకు సూచించారు.

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా బాంబు దాడులను బేషరతుగా నిలిపివేస్తే నూతన సంవత్సరారంభం సందర్భంగా అమలు జరిగే పోరాట విరమణను పొడిగిస్తే, సత్వరిదామాలకు అనుకూల వాతావరణం వెలకొనగలదని ఆయన అన్నారు.

బ్రిటన్ ప్రతిపాదనకు జాన్సన్ సమర్థన

ఉత్తర వియత్నామ్ ప్రతినిధులను ఎక్కడైనా, ఎప్పుడైనా సరే కలుసుకోవటానికి తాము సిద్ధమేనని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న పునరుద్ఘాటించారు. వియత్నామ్ సంఘర్షణను పరిష్కరించే నిమిత్తం శాంతిపాతిక సమావేశం జరపాలన్న బ్రిటన్ ప్రతిపాదనను తాను హర్షిస్తున్నానని కూడా ఆయన అన్నారు

వియత్నామ్‌లో శాంతి సాధనకు ఉథాంట్ మాచించే చర్యలను తాను పరిశీలించగలమని జాన్సన్ అన్నారు.

అయితేయుద్ధవిరమణగ్గించగలమని, కమ్యూనిస్టుల నుండి హామీ లేనిదే అమెరికా ఉత్తర వియత్నామ్‌పై బాంబు దాడులను విరమించలేదని జాన్సన్ స్పష్టంచేశారు.

శంకరాచార్య దీక్ష విరమింపజేసే విషయమై కామరాజ్, దేబర్ చర్చలు

పరిమితంగా పాత్రమే గంగాజలం తీసుకోవాలని పూరీ పీఠాధిపతి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 1 (యు ఎన్ ఐ)

కేంద్ర గోసంవర్ధన మండలి అధ్యక్షుడు శ్రీ యు. యన్. దేబర్ నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలిసికొని శంకరాచార్య ప్రభృతుల నిరాహారదీక్షలు విరమింపజేయడానికై జరుగుతున్న ప్రయత్నాలను గురించి వివరించారు.

గోసంరక్షణ సమస్యను పార్లమెంటులో పరిశీలించడానికై ఒక సంఘాన్ని నియమించాలని ఒక సూచన దేశానికి తెలుపుతున్నది.

సర్వదళీయ గోరక్షా మహాధియాన సమితిశాశ్వత రాజ్యాంగం 48వ ఆర్టికల్ నిబంధనలకు గోవధని నిషేధించవలసిన పై మధ్యంతరాష్ట్రపతి పత్రులకు అతీతంగా ఉన్నందువల్ల దీనిని సమగ్రంగా పరిశీలించడం అవసరమని భావిస్తున్నారు

ఈ సమస్యను తున్నంగా పరిశీలించడానికై ఒకసంఘాన్ని నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నందువల్ల. ఈ విషయంపై ప్రభుత్వ వైఖరికి సంగా లేదని కూడా భావిస్తున్నారు.

ఈ విషయంపై అవధికారికంగా మతాధిపతులతో సంప్రదింపులు జరుగుతున్నాయి వారి అభిప్రాయాలేమిటో తెలియవలసి ఉంది

శంకరాచార్య స్థితి

శ్రీ శంకరాచార్య నేటికి 48 రోజుల నుండి నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. కొంచెం లవణం తేనె తేదా వత్సరసమైనవి తీసుకోకపోతే ఏ క్షణంలో నైనా తీవ్ర పరిణామాలు సంభవించవచ్చునని డాక్టర్లు హెచ్చరించినా ఆయన లక్ష్య పెట్టడంలేదు.

నేటినుండి గంగాజలంకూడా స్వీకరించనని ఆయన నిన్న ప్రకటించారు కాని పూరీ సివిల్ సర్జన్ డాక్టర్ పి. వి రాఘవరావు కోరికపై తాను రోజూ "చరణామృతం" రూపంలో ఎనిమిది బొమ్మల గంగాజలం మాత్రం స్వీకరించగలనని నేడు శ్రీ శంకరాచార్య పూరీలో ప్రకటించారు.

అంతకు ముందు ఢిల్లీనుండి వచ్చిన భారత సాధు సమాజ్ కార్యదర్శి స్వామి ఆనంద్ ఆయనను కలుసుకొన్నారు.

శ్రీ శంకరాచార్య దేహం మతటాలొప్పిగా ఉందని చెప్పారని ఆయన ముఖంలో కొంచెం వాపు కనిపించిందని పాదాలలో మాత్రం వాపు లేదనీ ఆయనను నేడు పరీక్షించిన ప్రభుత్వఆసుపత్రి సివిల్ సర్జన్ చెప్పారు

సుశీల్ కుమార్ ప్రకటన

గోవధ నిషేధ సమస్యపై ప్రభుత్వంతో జరిపిన చర్చలన్నీ విఫలమైనాయని ముని సుశీల్ కుమార్ నేడు ఢిల్లీలో చెప్పారు

"పూరీ పీఠాధిపతి శ్రీ శంకరాచార్య మరణించిన పక్షంలో మేమందరంకూడా ప్రాణ త్యాగం చేయక తప్పదు" అని ఆయన ప్రకటించారు

మరొక నిరాహారదీక్ష

జనవరి 5వ తేదీ మంగళవారంనుండి తానుకూడా నిరాహారదీక్ష ప్రారంభించబోతున్నట్టు బదిరికాశ్రమంలోని జ్యోతిర్మఠం శంకరాచార్య ఢిల్లీలో ప్రకటించారు ఢిల్లీలోని జమునాబజారులో నున్న ధర్మ సంఘం ఆవరణలో తాను దీక్ష ప్రారంభిస్తానని ఆయన అన్నారు

బెనర్జీ ప్రకటన

ఈలోగా అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎన్ బెనర్జీ ఒక ప్రకటనచేస్తూ నిరాహారదీక్ష జరుపుతున్న పూరీ శంకరాచార్య ప్రభృతులు మరణించడమే జరిగితే దేశంలోతీవ్రపరిణామాలుతప్పవనిప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పాటిల్ ఆందోళన

బొంబాయి జనవరి 1 (యు.ఎన్.ఐ.)

జగద్గురు శంకరాచార్య ప్రాణాలు రక్షించడానికి సత్వర పరిష్కారమార్గం కనుగొనాలని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడిక్కడ అన్నారు. ఇప్పటివరకు గోహత్యను నిషేధించని ఐదు రాష్ట్రాలు త్వరలోనే గోహత్యను నిషేధించనున్నాయని ఆయన ప్రకటించారు.

బొంబాయి కాంగ్రెస్ పక్షాలలో ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ యీ వారాంతంలోగా చర్చలు జరిపి పరిష్కార మార్గం కనుగొనడంద్వారా మాత్రమే శ్రీ శంకరాచార్య ప్రాణాలను రక్షించడం సాధ్యమౌతుందని శ్రీ పాటిల్ అన్నారు. మత సంబంధంగా నే కాక ఆర్థిక సంబంధంగా కూడా ఆవు వధ గోహత్యా నిషేధాన్ని బలపరుస్తూనే ఉన్నానని శ్రీ పాటిల్ అన్నారు

సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్షను ప్రభుత్వం భంగ్యం చేసుకోవడాన్ని గూర్చి ప్రస్తావిస్తూ భాషాప్రాతిపదికపై రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించనే కూడదని భాషా రాష్ట్రాలను ఏర్పాటు చేసిన తరువాత అందువల్ల ఉత్పన్నమయే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించితీరాలని శ్రీ పాటిల్ అన్నారు

కొత్త సంవత్సరంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే సూచన

ఆర్థిక, వాణిజ్య మంత్రుల ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 1 [పి. టి ఐ.]

1966వ సంవత్సరంకన్నా 1967లో దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు కాగలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సచీంద్రచౌధరి. వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా అన్నారు. వచ్చే సంవత్సరకాలంలోను దేశంలో పారిశ్రామిక వ్యవసాయోత్పత్తులు పెరుగగలవని ఎగుమతులు కూడా ఎక్కువ కాగలవని వారు ఆశాభావం ప్రకటించారు.

యంత్రాల విడిభాగాలు, ముడిపదార్థుల దిగుమతులు అధికం కావడం, రాతి పంట మంచిదిగుండి నీటిగల అవకాశాల దృష్ట్యా1967వ సంవత్సరంలో అభివృద్ధిని సాధించగలమని తత్ఫలితంగా ఎగుమతులు కూడా పెరుగగలవని వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

వ్యవసాయోత్పత్తులను పెంచడానికై రాగల సంవత్సరకాలంలో మనం కృషి చేసిన పక్షంలో జాతీయ ఆదాయం తలసరి ఆదాయంకూడా పెరుగగలవు ప్రజలలో కొనుగోలు శక్తి పెరగడంతో దేశం వ్యవసాయికంగాను, పారిశ్రామికంగాను పురోభివృద్ధిచెంది ఎగుమతులు పెంచుకోగలదు తద్వారా కొత్త పరిశ్రమలకు పెట్టుబడి మొత్తం సేకరించగలదని శ్రీ షా అన్నారు.

సరిగ్గా సంవత్సరం క్రితం ఆర్థికమంత్రి పదవి బాధ్యతలను స్వీకరించిన శ్రీ సచీంద్రచౌధరి 1966 కన్నా 1967అన్ని విషయాలలోను మెరుగుగా ఉండగలదని ఆశాభావంప్రకటించారు వరుసగా రెండు సంవత్సరాలు వర్షాలు పడకపోవడంవల్ల పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయరంగంలో ఇదివరకటికన్నా ఇప్పుడుఎక్కువ కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు.

దేశంలో దరల పెరుగుదలను గూర్చి ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా ఆ దేశపు ప్రాథమిక వస్తువులపై ఆధారపడి ఉంటుందని ప్రాథమికవస్తువులఉత్పత్తికి ధరలకు ప్రత్యక్ష సంబంధం ఉంటుందని శ్రీ చౌధరి అన్నారు.

వోటర్లు కోరితే ఏపార్టీకి చెందని వ్యక్తిగా పోటీ చేయదలచినట్టు మీనన్ ప్రకటన

బొంబాయి, జనవరి 1 (యు.ఎన్.ఐ పి.టి.ఐ)

ఇండిపెండెంట్ అభ్యర్థిగా కాకుండా ఏ పార్టీకి చెందని వ్యక్తిగా ఈశాన్య బొంబాయి పార్లమెంటరీ నియోజక వర్గంనుండి తాను పోటీ చేయాలని వోటర్లు నిర్ణయించే పక్షంలో తాను నిలబడగలనని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి కె. కృష్ణమీనన్ ప్రకటించారు.

ఎన్నికలలో పోటీ చేయాలని తాను నిర్ణయించుకున్నట్టుగా భావించరాదనీ ఎందువల్లనంటేఎవరుతమఅభ్యర్థిగాపోటీ చేయాలనేది నిర్ణయించవలసిన బాధ్యత వోటర్లదేనని నేడు బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు. తమ అభ్యర్థులను నిర్ణయించుకొనడానికి ఉత్తరబొంబాయి నియోజకవర్గ వోటర్ల సమితి ఈ నెల 8వ తేదీన ఒక సభను ఏర్పాటుచేయనున్నది. ఆ సభ నిర్ణయంగైకొనే నిర్ణయాన్ని ఆమోదించడమే తమ కర్తవ్యమని శ్రీ మీనన్ వివరించారు.

బ్లిట్జ్ నేషనల్ ఫోరమ్, ఈశాన్య బొంబాయి వోటర్ల సమితి తదితర సంస్థలు ఏర్పాటుచేసినసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు సుమారు రెండున్నర లక్షల మంది ప్రజలు హాజరైనారు ఆ సభకు శ్రీ ఆర్. కె. కరంజియా అధ్యక్షత వహించారు

పరైనా ప్రజాస్వామిక సూత్రాలు ప్రకారము చేయతలచుకొన్నానని శ్రీ మీనన్ చెప్పారు మంచి పనికూడా పరియైన పద్ధతిలోనే చేయడం అవసరం వోటరే ఒక పద్ధతిలోనే తమ అభ్యర్థిని నిర్ణయించుకోవాలి ఆ విధంగా అయితే రాజకీయ పార్టీ లేకపోయినా వారు తమ అభ్యర్థి తరపున పనిచేయవచ్చు. ఈనెలరిన తేదీన జరిగే సభలోనే ప్రస్తుతం రెండు పార్లమెంటరీ నియోజక వర్గాలుగా పశ్చిమ మోత్తరఈశాన్యఉన్న ఉత్తరబొంబాయి స్థానాలకు అభ్యర్థుల ఎంపికజరగగలదని శ్రీ మీనన్ ఆశాభావం ప్రకటించారు. తాను ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర బొంబాయి నియోజక వర్గం ఈ పార్లమెంటు నియోజక వర్గాలుగా విభాగమైన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు కాబట్టి ఆ రెండు స్థానాలకూ వోటర్లే తమ అభ్యర్థులను నిర్ణయించుకోవాలి లేని పక్షంలో ఈ శాన్య బొంబాయి నుండి ఒక అభివృద్ధి కాముక అభ్యర్థి, ఆ రెండోస్థానంనుండి అభివృద్ధినిరోధకుడు ఎన్నికయే అవకాశం ఉన్నది. గెలుపు ఓటమిలలో ఏదీ తెలకుండాఅప్పుడు ఒక పద్ధతిలో రాజకీయంగా అసంగతమైన

(మిగతా 2వ పేజీలో)

పాఠకులకు విజ్ఞప్తి

ప్రస్తుతం న్యూస్‌ప్రింటు, ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగి పోయినందువల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగి పోయింది. తదనుగుణంగా వార్తా పత్రికలు అనేక సమస్యలు ఎదుర్కొంటూ పత్రిక ముద్రణ జరుపవలసివస్తోంది ఈ కారణాలవల్ల ప్రస్తుత "ఆంధ్రభూమి" ధర కొనసాగించడం దుస్తరమౌతున్నది

అందువల్ల ది 1-1-1967వ తేదీ నుండి "ఆంధ్రభూమి" ధర మామూలు రోజుల్లో 10 పైసలు. ఆదివారాలు 13 పైసలకు పెంచడమైనది గనుక ది 1-1-67వ తేదీ నుండి చందా రేట్లు ఈ దిగువ వివరించిన విధంగా ఉంటాయి:

చందా వివరములు

	ఏజంటు ద్వారా రు	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు
నెలకు	3-30	—	—
మూడు నెలలకు	10-00	11-50	13-25
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
సంవత్సరానికి	40-00	44-00	50-00

పై చందా రేట్లు ది 31-12-66వ తేదీలోగా మా వద్ద చందాదారులుగా నమోదు అయినవారికి మాత్రం వర్తించవు

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజరు

వసుధైక ప్రభుత్వ లక్ష్య సాధనకు ప్రతిదేశంలో చట్టబద్ధమైన పరిపాలన

హైకోర్టుబార్ కౌన్సిల్ సమావేశంలో, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారావు ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 31

ప్రాథమిక హక్కులు సాంఘిక న్యాయంతోకూడిన చట్టబద్ధ పరిపాలనను ప్రపంచంలోని దేశాలన్నీ అమలు జరపనంతవరకు నిజమైన, ఫలప్రదమైన అంతర్జాతీయ సహకార సాధనకు అవకాశాలు నామమాత్రంగానే ఉంటాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేడిక్కడ చెప్పారు.

"భారత రాజ్యాంగంలో చట్టబద్ధ పరిపాలనకు సంబంధించిన సూత్రాలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ, ప్రపంచ ప్రభుత్వంలో భాగస్వామియైన ప్రతి దేశమూ చట్టబద్ధ పరిపాలనను తన విధానానికి ప్రాతిపదికగా పెట్టుకొనేంత కాలం అది (ప్రపంచ ప్రభుత్వం) కేవలం ఊహే విషయంగా మాత్రమే మిగిలిపోగలదని ఆయనచెప్పారు. అప్పుడేప్రపంచ సమైక్యత సమకూరి, యుద్ధాలు ఆకలి చావులు అంతరించగలవనికూడాఆయన చెప్పారు.

భారత రాజ్యాంగంలోని ప్రధానాంశాలను గూర్చి ప్రస్తావిస్తూ, మానవజాతి చరిత్ర అంతటిలోనూ మతం పేరుతో జరిగిన ఘోరకృత్యాలను దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తే మతాతీత రాజ్య వ్యవస్థ విలువ, ప్రాముఖ్యత అర్థం అవుతుందని చెప్పారు.

మన రాజ్యాంగంలో వాక్, భావస్వాతంత్ర్యాలకు ప్రముఖస్థానం ఇచ్చారని, నిరక్షరాస్యత ఉన్నంత కాలం ప్రజాస్వామ్యం జయప్రదం కాజాలదని ఆయన చెప్పారు.

సామ్యవాదతరహా, సమాజ నిర్మాణ లక్ష్యం, తదితర అంశాలపై గురించి కూడా ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ వింగిలి జగన్మోహనరెడ్డి అధ్యక్షత వహించారు.

అంతకుముందు సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తికి శ్రీ కృష్ణారెడ్డి స్వాగతం చెప్పారు.

ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్‌లో జరిగింది.

క్రికెట్ టెస్ట్ రద్దు

(1వ పేజీ తరువాయి)

అంతటా పలుచోట్ల సంఘర్షణలు ఏకకాలంలో జరుగుతుండటంతో కొంతసేపు అయోమయ పరిస్థితి నెలకొంది.

ఏదో విధంగా చివరకు రెండు జట్టులు ఆటగాళ్లు తప్పించుకొని తమహోటళ్లకు చేరుకొన్నారు.

నేటి కల్లోలాలకు పోలీసులే బాధ్యులని క్రికెట్ పోటీ నిర్వాహకులలో కొందరు ఆరోపించారు.

పలువురు పోలీసు అధికారులు, జవానులతో సహా పెక్కుమంది ప్రజలు ఈ సంఘటనలలో గాయపడ్డారు.

మంటలను చల్లార్చడానికై అగ్నిమాపకదళాలను పిలిపించటం జరిగింది ప్రేక్షకులకై అమర్చిన గేట్లతలుపులు, గ్యాలరీలు, ఎన్.సి.సి పెవిలియన్, టికెట్ల అమ్మకం షెడ్లపై అమర్చిన టార్పలిన్‌కు ప్రజలు నిప్పుపెట్టారు.

నేడు ఆటప్రారంభానికి నిర్ణయించిన వేళకు, వెస్టిండీస్ బాటింగ్ ఇరువురూ అంపైర్లు తమ స్థానాలలో సన్నద్ధంగా నిలవారు. ఇంతలో పెద్ద ప్రజాసమూహం స్టేడియమ్‌లోకి చొచ్చుకు వచ్చింది.

ఈ ప్రజా సమూహంలో సీజన్ టిక్కెట్లు కలవారు పలువురు వున్నారు. వారు ఆటచూడటానికై స్టేడియమ్‌లోకి రావటానికి యత్నించారు. అప్పటికి సీట్లు అన్ని నిండిపోయాయని పోలీసులు వారిని లోపలికి రానీయలేదు.

ఆమేరట పోలీసులతో ప్రజలుఘర్షణ పడ్డారు. వారినిత్రోసివేసి ప్రజాసమూహం స్టేడియంలోకి తోరబడినది. వెంటనే పోలీసులు లాఠీఛార్జి బాష్పవాయు ప్రయోగానికి పూనుకొన్నారు. అంతలో కొన్ని టపాకాయలు పేలిన ధ్వనులు వినిపించాయి. స్త్రీలు పిల్లలతో సహా ప్రేక్షకులు కెల్లా చెదరగా అన్నివైపులా పరుగెత్తుతుండటంతో అయోమయ పరిస్థితి నెలకొనింది.

10-15 గంటలయేసరికి క్రీడాస్థలం అంతా ప్రజాసమూహం ఆధీనంలోకి పోయింది. ప్రేక్షకులు పారిపోవటంతో గుంపు కుర్చీలకు నిప్పుపెట్టింది. మండుతున్న కుర్చీలను గ్యాలరీల పైకి విసిరివేయటముతో అవికూడా అంటుకొన్నాయి.

అత్యధిక సంఖ్యలో పోలీసు అదనపు బలాలు రావటం ప్రారంభమైనవి. ప్రజాసమూహాలకు, పోలీసులకు బాహాబాహీ పోరాటాలుఎక్కడికక్కడే చెలరేగాయి. 11 గంటలవరకూ కూడా పరిస్థితి ఈ విధంగానే కొనసాగింది.

స్టేడియంలో 57వేలమందికిమాత్రమే వసతి ఉండగా, అదనంగా మరి పెక్కువేలమందికి టిక్కట్లు అమ్మటం జరిగింది.

ఒకదశలో తమకంటె ప్రజలసంఖ్య ఎన్నోరెట్లు అధికంగాఉండటంతోపోలీసులను ఉపసంహరించుకోవలసిందిగా వారి అధికారులుఆదేశించారు. గేట్ల వైపువారు పరుగెత్తుతుండగా అల్లరిగుంపులు వారిని తరుముతూ విసరిన రాళ్ళు, కర్రలవల్ల కొందరు గాయపడ్డారు.

అంతటితో పరిస్థితిపూర్తిగా అదుపు తప్పింది.

ముఖ్యాతిథులకోసం ఏర్పాటుచేసిన పెవిలియన్‌తో సహా అన్ని తగలబడుతున్నా క్రికెట్ క్రీడాభిమానులైన ప్రజలు క్రీడాస్థలానికి ఎట్టినష్టం కలుగనీయలేదు.

ఆ దశలో పత్రికా ప్రతినిధులు ఫొటో గ్రాఫర్లు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సిబ్బంది మొదలైన వారందరూ తమ ప్రాణాలు కాపాడుకోవటానికై బయటికిపోవక తప్పలేదు. పోలీసులుప్రయోగించిన బాష్పవాయువువల్ల కళ్ళు మండుతున్నా లక్ష్యం చేయకుండా వారంతా తమ స్థానాలలో అప్పటివరకు దూర్చువున్నారు.

ప్రజా సమూహాలు ఇలా చెలరేగి విధ్వంసకాండ సాగిస్తుండగా, చివరకు సైన్యం సహాయాన్ని అధికారులు కోరారు.

మిట్ట మధ్యాహ్నానికి పోలీసులు సైనికుల మద్దతుతో అగ్నిమాపకదళం స్టేడియంలోకి ప్రవేశించింది. అప్పటికే అప్రదేశమంతటా శిథిలాలు పోగులు పడి ఉన్నాయి. తదుపరి కొంతసేపటికి ప్రజలందరూ క్రమంగా చెదరి పోవటంతో చివరకు పోలీసులు, సైనికులు, అగ్నిమాపక దళాలవారు మాత్రమే అక్కడ మిగిలి ఉన్నారు.

రెండు గంటల అనంతరం పరిస్థితి పూర్తిగా అదుపులోకి రావటంతో సైనిక దళాలను ఉపసంహరించటం జరిగింది.

142 ఏళ్లు జీవించిన వయోవృద్ధుడు

భోపాల్, డిసెంబర్ 31 (యు.ఎస్.ఐ.)

అమరావతి పర్వత సానువులలో గల సేజాగాడ్ గ్రామానికి చెందిన కొండజాతి నాయకుడు దాదాపాత్రిల్లాల 142 సంవత్సరాలు జీవించి ఈనెల 18వతేదీన మరణించినట్టు ఆయనబంధువులు తెలియజేసారు.

మరోవారం రోజులలో మరణిస్తానని గా కూడా ఆయన ఆరోగ్యంగా హుషారుగా ఉన్నారని వారు తెలియజేసారు.

టాంక్‌బండ్ దిగువ స్థలాల సేకరణ

స్థాయిసంఘ తీర్మానంపై కార్పొరేషన్ చర్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 31

టాంక్ బండ్ దిగువగల 281 ఎకరాల భూమిలోనూ 100 ఎకరాల భూమి మాత్రమే సేకరించాలని పూర్తిగా నగర కార్పొరేషన్ స్థాయీ సంఘం చేసిన తీర్మానంపై కార్పొరేషన్ సమావేశంలో సేపు చర్చ ప్రారంభమైనది.

నేటి చర్చలో పాల్గొన్న ముగురు సభ్యులు తీర్మానాన్ని వ్యతిరేకించారు.

మొదట్లో ప్రతిపాదించిన ప్రకారం మొత్తం 281ఎకరాల స్థలాన్నిపూర్తిగా సేకరించాలని శ్రీదేవేంద్రపురిగోస్వామి శ్రీ ఎ. ఆర్, అబ్బయ్య, శ్రీ రామారావుధోకే పట్టుపట్టారు.

ఎన్నిసార్లు ఉతికినా ఇస్త్రీ అవసరం లేని వస్త్రాలు

జాక్, జనవరి 1

ప్లాస్టిక్‌తో చేసిన టేబిల్ క్లాత్ ఎంతో అందంగా ఉన్నా, ఆకర్షణీయంగా ఉన్నా పండుగకు పబ్బానికి మామూలు లినెన్ గుడ్డల్ని ఉపయోగించడానికే పశ్చిమ జర్మన్ గృహిణులు ఉవ్విళ్ళూరుతారు. ఐతే లినెన్ గుడ్డలు త్వరలో మాసిపోతాయి. ఉతకటం ఇస్త్రీచేయటం అంతాశ్రమ. అందువల్ల అటవల పశ్చిమజర్మనీకి చెందిన ఒ సంస్థ కొత్తరకం లినెన్‌ను ప్రవేశ పెట్టింది. ఎన్నిసార్లు ఉతికినా దాన్ని ఇస్త్రీచేయనవసరంలేదు. రంగు నిలిచి ఉంటుంది. దానిసొగసూ తరగిపోదు.

గోవధ నిషేధానికి ప్రభుత్వ జాప్యంపై తీవ్ర ఖండన

అహమ్మదాబాద్, బొంబాయి బహిరంగ సభలలో ప్రముఖుల ప్రసంగాలు

అహమ్మదాబాద్, జనవరి 1 (పి.టి.ఐ)

ప్రముఖరాజకీయ, మతనాయకులు నిన్నటి రోజున ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ, దేశంలో గోవధను నిషేధిస్తూ కేంద్ర శాసనం ప్రవేశపెట్టాలని యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జగద్గురు శ్రీ పూరీ శంకరాచార్యుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయడానికై జరిగిన బహిరంగ సభలో జగద్గురు శ్రీ ద్వారక శంకరాచార్య, శ్రీ శంభు మహారాజ్, మహాగుజరాత్ జనతా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఇందులాల్ యాగ్నిక్, గుజరాత్ పి.ఎస్.పి ప్రధాన కార్యదర్శి శ్రీ పరమత్ మేహతా, గుజరాత్ స్వతంత్ర పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ నరేంద్రభాయ్ ఉపన్యసించారు. సమాధి పీఠపతి పరిహించిన ద్వారకాపీఠాధిపతి ఉపన్యసిస్తూ గోవధ నిషేధానికై నిన్నటి 4వ దినాలను దీక్షలోనే నిరాహారదీక్ష సాగిస్తున్న జగద్గురువు శ్రీ పూరీ శంకరాచార్య ప్రభుదత్త బ్రహ్మచారి ప్రభృతుల ఆరోగ్య పరిస్థితి అత్యంత తీవ్రమవుతోందని తీవ్రఆందోళనను వ్యక్తం చేశారు.

"అశోకదళ నాయకుడు సంత్ ఫతేసింగ్ చేసిన హెచ్చరికలు లెక్కచేయకుండా ప్రభుత్వం ఆయన కోర్కెలను మన్నించకపోతే నిర్దేశపడిందని జగద్గురువు చెప్పారు.

అఖిల భారత గోరక్షా మండలి ఢిల్లీలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో పాల్గొనడానికి నేటి ఉదయం విమానంలో బయలుదేరి వెడుతున్నట్టు శ్రీ ద్వారకా శంకరాచార్యులు తెలిపారు. దేశమంతటా గోవధను పూర్తిగా నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావడానికి అనుసరించదగిన భావి కార్యక్రమాలను ఈ సమావేశంలో నిర్ణయిస్తారు.

గోవధను నిషేధించాలని కోరుతూ సభలో తీర్మానించారు.

ప్రారంభంలో గోవధనిషేధ ప్రధానాంశాలతో నగర వీధులలో ఊరేగింపు జరిపారు.

గోవధ నిషేధానికై బొంబాయిలో బహిరంగసభ

గోవధ నిషేధాన్ని అమలుజరపే శాసనాన్ని ప్రవేశపెట్టడానికి జాప్యం చేయడం మాతమేగాక, ఈఆందోళనకోసం మాన్ని అవహేళనకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వవైఖరిని, స్వామి గంగేశ్వర్ నిన్నటిరోజున ఇక్కడ జరిగిన బహిరంగ సభలో నిశితంగా విమర్శించారు.

సర్వజనీయ మహాభియాన సమితి ఆధ్వర్యాన నిన్నటి సాయంత్రం ఇక్కడ జరిగిన సభలో స్వామిగంగేశ్వర్ ఉపన్యసిస్తూ ప్రత్యేకంగా మతసంబంధమైన వస్త్రధారణలో, ఒకవర్గానికి చెందిన ప్రజల అభిప్రాయాన్ని అవహేళన చేయడం సహించరాని విషయమని చెప్పారు. విభిన్న వర్గాలకు చెందిన ప్రజల కోర్కెలను నెరవేర్చే సందర్భంలో, వెర్రేరు విధానాలను అనుసరించడం న్యాయంకాదు. గోవధనిషేధ శాసనాన్ని ప్రవేశపెట్టడంలో జరుగుతున్న ఆలస్యానికి, ఏ ఇతర వర్గం వారి ఆక్షేపణలు కారణం కాదని స్వామీజీ వివరించారు. ముస్లిం, క్రైస్తవ నాయకులు గోవధ నిషేధాన్ని సమర్థిస్తున్నారు. ఐనప్పటికి ప్రభుత్వ నాయకులు బహిరంగప్రకటనలలోను పరోక్ష ప్రసంగాలలోను గోవధ నిషేధ శాసనం అమలుపరిచే సందర్భంలో జరుగుతున్న జాప్యానికి అల్పసంఖ్యాక వర్గాలపై నింద మోపుతున్నారు. జాతీయ సమైక్యతా దృష్ట్యాదానికి ఇది తీవ్ర ఆఘాతమని ఆయన హెచ్చరించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ప్రారంభములో ఉపన్యసిస్తూ, ప్రజల అభిప్రాయాలు లోపభూయిష్టమైనవైనను, ప్రజాస్వామ్యంలో వాటిని సముచిత రీతిని పరిశీలించడం ప్రభుత్వ విధియని చెప్పారు. కాని ఈ సమస్యతో కాను ఏకీభవించినను లేక ప్రతికూలాభిప్రాయం కలిగియున్నను, ప్రభుత్వం ఈ సమస్యను అవహేళన చేయడం మాత్రం సహించనని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

జనసంఘ్ నాయకుడు డాక్టర్ వసంత్ కుమార్ పండిత్ ప్రభుత్వవైఖరిని నిశితంగా విమర్శించారు.

శృంగేరీ పీఠాధిపతి పుణ్యక్షేత్రాల సందర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (పి.టి.ఐ)

ఢిల్లీలో వారంరోజుల పాటు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం శృంగేరీ పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య సోమవారంనాడుఉత్తరప్రాంతంలోని పుణ్యక్షేత్రాల సందర్శనకు బయలు దేరుతున్నారు.

బొంబాయిలో దొంగ వజ్రాల వ్యాపారి అరెస్టు

బొంబాయి, డిసెంబర్ 31 (పిటిఐ)

కాంతాకృష్ణ విమానాశ్రయంలో నేడు కస్టమ్స్ అధికారులు ఈ సంవత్సరంలో కల్లా పెద్దవజ్రాల దొంగ రవాణాను పట్టుకొన్నారు.

ఒక విదేశీ విమానం స్టెవార్డు వద్ద సుమారు 10 లక్షల రూపాయల విలువ చేసే ముడి కోతవేయని వజ్రాలను ఈ అధికారులు పట్టుకొన్నారు.

పంచాంగం

సోమవారం, జనవరి 2

స్వస్తిశ్రీ చంద్రమాన పరాభవనామ సంవత్సరం మార్గశిర కృష్ణపక్షి ఉదయం గం. 10-56నిముల వరకు తదుపరి సప్తమి ఉత్తర రాత్రి (తెల్లవారు జాము సుమారు గం. 4-10 నిముల వరకు తర్వాత హస్త నక్షత్రం మధ్యాహ్నం గం. 12-32 నిముల నుండి 2-02 నిముల వరకు.

ఉదయము ఏ కొత్త ప్రయత్నములకునూ శుభము కాదు. ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు, స్పెక్యులేషన్ వ్యాపార సంబంధ విషయములు, క్రీడారంగ సంబంధ విషయములు, గృహ వసతి యందు మార్పులూశుభఫలితములనియజాలవు.

మధ్యాహ్న సాయం సమయములు బహిరంగ సభలకూ స్పెక్యులేషన్‌కూ, వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములుకొనుగోలుచేయుటకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

వ్యాపార రంగం:— వేడి ప్రతి జనవరార స్టాకులు. పేర్లధర హెచ్చును. బంగారము, నూనెలు. నూనెగింజలు. అశుభతథముగా మందును.

యుద్ధనేరాల ట్రిబ్యునల్ ఉత్తర వియత్నామ్ పర్యటన

లండన్, జనవరి 1 (ఎ.పి.)

ప్రసిద్ధ తత్వశాస్త్రవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ నెలకొల్పిన అంతర్జాతీయ యుద్ధ నేరాలు ట్రిబ్యునల్, పరిశోధన బృందాలలో మొదటి జట్టును ఉత్తర వియత్నామ్‌కు పంపినట్టు మొన్నటి రోజున ప్రకటించినది.

పారప్రాంతాలలో ప్రత్యేకంగా హాస్పిటళ్ళపైన, పాఠశాలలపైన, జయవ్యాధి రోగుల నివసించే శాలిటోరియంపైనా, కుష్ఠురోగుల హాస్పిటళ్ళపైన అమెరికా దళాలుజరిపిన బాంబుల దాడులకు సంబంధించిన ఛాయాచిత్రాలు దూపాందించడం ఇతరసాక్ష్యాధారాలు సేకరించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.

ట్రిబ్యునల్ సభ్యులు: ఫ్రెంచి ఛాయాచిత్ర గ్రాహకుడు రోజర్ పిక్, టోక్యో విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర అధ్యాపకుడు సురుమీనా. ఫ్రెంచి గడితశాస్త్రజ్ఞుడు జీన్ పీరివిజియర్, డాక్టర్ మాలే కామ్ కాల్డ్వెల్. అమెరికా సాంఘిక శాస్త్రనిపుణులు జాన్ గెరాసి, ఆస్ట్రేలియా జర్నలిస్టు విల్ ఫ్రెడ్ బర్చెట్. ఫ్రెంచి న్యాయశాస్త్రవేత్త లియోమటారసో.

కాంబోడియాపై అమెరికా జరిపిన దాడులకు సంబంధించిన వివరాలు సేకరించడానికి. దాడులవల్ల నష్టానికి గురియైన ప్రాంతాలలోని ప్రజలతో స్వయంగా ప్రసంగించి ముఖాముఖి పరిస్థితులను తెలుసుకోవడానికి. రెండవ జట్టు జనవరినెలలో బయలు దేరుతుందని ఈ ప్రకటనలో చెప్పారు.

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరుగుదలకు ఉక్కుఫ్యాక్టరీ స్థాపన ముఖ్యావసరం

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి దృఢవిశ్వాసం

హైదరాబాద్, జనవరి 1 (ఎ.ఎన్.ఎస్)

బడవ ఉక్కుఫ్యాక్టరీకి కావలసినంత మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడిపెట్టనట్టయితే రాష్ట్ర తలసరి ఆదాయం, జాతీయ సగటు ఆదాయం మధ్య వ్యత్యాసం మరింత విస్తృతం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

అభివృద్ధి సాధనలో ప్రాంతీయ అసమానతలు, భారీ పరిశ్రమల వికేంద్రీకరణ మొదలైన విషయాల గురించి మన ప్రణాళికా నిర్మాతలు చెప్పే మాటలు చిత్తశుద్ధితో కూడి ఉన్న పక్షంలో, మన రాష్ట్రానికి న్యాయంగా చెందవలసిన వాటా అద్యతన భావిలో లభించకపోదని ముఖ్యమంత్రి చెప్పారు.

"ఆంధ్రప్రదేశ్" మాసపత్రిక జనవరి నెల సంచికలో ముఖ్యమంత్రి వ్రాసిన వ్యాసంలో ప్రయోజనాత్మకమైన కృషికి మన భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకొనడానికి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పించగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

ముఖ్యమంత్రి ఆ వ్యాసంలో ఇంకా ఇలా చెప్పారు:

1966 సంవత్సరానికి వీడ్కోలుచెప్పి కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నాము. 1966 సంవత్సరం. "తాష్కెంట్ ఒప్పంద మహ్వాహ్వాన" మనే ఘనవిజయంతో ప్రారంభమైనది కాని మరుక్షణంలోనే మన ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అకస్మాత్తుగా అస్తమయం వార్త అశనిపాతంవలె వచ్చింది. అయితే లాల్ బహదూర్ శాస్త్రికి తగినవారసులుగా శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాని పదవికి ఎన్నికైనారు.

ఆహారోత్పత్తి రంగంలో పైపల్యాల వల్ల పరిస్థితి తీవ్రత లోపడడమేకాక, దేశ అవసరాలకు చాలినంత ఆహార ధాన్యాలను పండించకపోతే, ఆహార సమస్య చివరకు అదుపుతప్పిపోగలదన్న సత్యాన్ని గుర్తించడం జరిగింది. ఇందువల్ల మనకష్టపడి దేశంలో సారవంతమైన భూములు ఉన్న ప్రాంతాలలోని కేంద్రీకరించాలి. అట్టి ప్రాంతాలలోని వ్యవసాయదారులకు శ్రేష్ఠమైన విత్తనాలు సకాలంలో తగినంత మొత్తంలో ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ విజ్ఞానం కాలూకు సాంకేతిక విషయాలు మొదలైనవాటిని అందజేయవలసిఉన్నది. ఈ కొత్తదారిలో కార్యక్రమం దేశవ్యాప్తంగా ఇదివరకే ప్రారంభమైనది. 1966-67వ సంవత్సరంలో మొత్తం దేశంలో 970 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తిగాగలవని భావిస్తున్నందున, భవిష్యత్తు ఆశాజనకం కాగలదని విశ్వసిస్తున్నాను.

ఆహార సమస్యకంటె తీవ్రమైనది జనాభాసమస్య. ఈ సమస్యను విస్మరించరాని పరిస్థితి నేర్పడుతున్నది. శీఘ్రగతిమైన ప్లానింగ్ ద్వారా సాధిస్తున్న ఫలితాలు జనాభా పెరుగుదలవల్ల మటుమాయమౌతున్నాయి. కాబట్టి కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రభుత్వం బలవంతంగా నెత్తినరుద్దినదని భావించకుండా సంతోషంగా ప్రజలు ఐచ్ఛికంగా కుటుంబనియంత్రణను అనుసరించడం అవసరం.

ఆర్థిక రంగానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వం సాహసించి రూపాయి మారకం విలువను తగ్గించినదీది. ఎగుమతుల స్థాయిని పెంపొందించడమే ఈనిర్ణయం గైకొనడానికి ప్రధానలక్ష్యం. ఈ నిర్ణయం బాగోగుల గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే విషయాన్ని అంగీకరిస్తాను. అయితేదేశ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ఈనిర్ణయం గైకొన్నదని తిరుగులేని సత్యం.

ఇక మన రాష్ట్ర విషయాలను తీసికొద్దాము. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునాదులు ముఖ్యంగా విద్యుచ్ఛక్తి, నీటిపారుదల, కమ్యూనికేషన్లు రంగాలలో ప్రాతిపదికను దృఢతరం చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొన్నది. కొత్తగూడెం థర్మల్ కేంద్రం తొలిదశకు ఆటవల ప్రారంభోత్సవం జరిగింది. నాగార్జునసాగర్, శ్రీశైలం కుడికాలువ నిర్మాణాన్ని 1966లో పూర్తిచేయడం రాష్ట్ర చరిత్రలో చాలా ముఖ్యమైన విషయం. దక్షిణ-మధ్య రైల్వే అనే పేరుతో కొత్త మండలం ఏర్పడింది. అధికోత్పత్తి సాధనకు ఆంధ్ర రైతాంగం కాయకష్టులా పాటుపడుతున్నది. ఎక్కువ దిగుబడి నిచ్చే రకాల విత్తనాలను దీర్ఘపరిశోధనల అనంతరం కనిపెట్టడం జరిగింది. మూడవ ప్రణాళికానికి, పరిసాగుబడిక్రింద ఉన్న మొత్తం భూమిలో 95 శాతం భూమిలో మేలిరకం విత్తనాలు ఉపయోగించారు. వాటుగవ ప్రణాళికానికి తక్కిన ఐదు శాతం భూములలో కూడా మేలిరకం విత్తనాలు ఉపయోగిస్తారు. ఈ చర్యలద్వారా రాష్ట్రములో ఆహార ధాన్యాల ఉత్పత్తి పదిలక్షలటన్నులు పెరగకలదని ఆశిస్తున్నాము అని ముఖ్య మంత్రి వివరించారు.

సెంట్రల్ సిబ్బంది సాంస్కృతిక సంఘం నాటక పోటీలు సమాప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1

కేంద్ర సిబ్బంది సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన జరిగిన అఖిల భారత నాటక పోటీలు ఆరు రోజుల కార్యక్రమం నిన్నటితో పూర్తియైంది.

నిన్నటి రోజున రెండు తెలుగు నాటికలు, ఒకతమిళ నాటిక ప్రదర్శించారు, రాతి మనిషి, తుఫాన్ తెలుగునాటికలు; తమిళ నాటిక ప్రేక్షకులను రంజింపచేశాయి.

నటులకు తగిన శిక్షణ ప్రదర్శనకు అంతా సౌకర్యవంతమైన ఉన్న పక్షంలో నటులు వారి అభినయ విన్యాసాన్ని అంతా సమర్థతతో ప్రదర్శించలిగి వుండేవారు.

ఆరు రోజులూ ఆరు ఫొటోలలో ముప్పైనాటికలు ప్రదర్శించారు. జనరల్ కంటాక్ట్స్ కమిషనర్ శ్రీ హెచ్.ఎ.షా ఉత్తమ నటులకు బహుమతులు పంచి పెడుతూ, ఇటువంటి నాటక పోటీలవల్ల పరస్పరావగాహన పెంపొందుతుందని చెప్పారు.

సెంట్రల్ ఎక్సైజు కలెక్టరు శ్రీ ఎం.ఎల్. రూత్ అతిథులకు స్వాగతం చెప్పారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి సమగ్రమైన కార్యక్రమం

పల్లెలలోనూ, పట్టణాలలోనూ గల చిన్న తరహా, పరిశ్రమలు ప్రోత్సాహాన్నిచ్చి, వాటి అభివృద్ధికి తోడ్పడటానికి గడిచిన మూడు ప్రణాళిక కాలంలోనూ తీవ్రమైన కృషి జరిగింది. ఈ పరిశ్రమలన్నీ దాదాపు ఒకే ఒక వ్యక్తి నిర్వహిస్తున్నవి. మరికొన్ని కుటుంబ సంస్థల లాంటివి. పంచదార మిల్లులు, జవుళి మిల్లులు ఆధునిక యంత్రాలతో నిర్వహించబడుతున్నందున ఈ చిన్న పరిశ్రమలువాటివాటిని తట్టుకోలేకపోవడం జరిగింది.

స్వాతంత్ర్యం రావటానికిముందు దేశంలో కొనసాగిన స్వదేశీ ఉద్యమం దేశీయ సరుకులనే వాడాలన్న ఉద్యమం ఈ చిన్నపరిశ్రమలకు పెద్దప్రోత్సాహాన్నిచ్చింది. అయినప్పటికీ దేశంలో పరిణామికా బద్ధమైన అభివృద్ధి కృషి అంకురార్పణ జరిగినప్పటికూడా. చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సాదక బాధకాలను సాకల్యంగా పరిశీలించి, దేశ పారిశ్రామిక కార్యోదయ కృషిలో భాగంగా వాటి అభివృద్ధిపట్ల శ్రద్ధాశక్తులుసహించడం జరుగుతున్నది.

తొలి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో దేశీయ, విద్యుచ్ఛక్తిమగ్గాలు ఖద్దరు గ్రామ పరిశ్రమకు ప్రభుత్వం సహాయం యివ్వబడింది. నేడు ఆర్థికసహాయం. ఋణసంస్థలనుంచి సహాయం, ఆధునిక పరికరాల సరఫరా, కొరతగావున్న ముడిసరుకుల సరఫరా, శిక్షణ కార్యక్రమాల విస్తరణ, సహకార సంఘాల ఏర్పాటు మొదలైన సౌకర్యాలు చిన్న తరహా పరిశ్రమలకు కల్పించబడ్డాయి.

పరిశ్రమల వాడలను నెలకొల్పి, విద్యుచ్ఛక్తి, నీరు రవాణా, వారావాసాన సౌకర్యాలను నామమాత్రపు వాడ్జీలకు చిన్నతరహా పరిశ్రమలకు కల్పించడం జరిగినది. తృతీయ ప్రణాళికకాలంలో ప్రారంభంలో ఈ సహాయ కార్యక్రమం విస్తృతం చేయబడింది. ఇటీవల ప్రత్యేకంగా ఎంచుకొన్న కొన్ని గ్రామాలలో వ్యవసాయోత్పత్తులు స్థానిక వనరుల ప్రాతిపదికపై చిన్న తరహా పరిశ్రమలను తీవ్రతరంగా అభివృద్ధిచేయడం మొదలుపెట్టారు.

కార్మికులకు ఉపాధి సౌకర్యాలను విస్తృతం చేయడానికి, వృత్తి మేస్త్రీల చేతనాల పెంపుదలకూ ముఖ్యంగా గ్రామప్రాంతాలలో పెట్టుబడులనూ, సైపుణ్యాన్నీ రమీకరించడానికి, ఎగుమతుల రిత్యా విదేశీమారక ద్రవ్య సముపార్జనకు అవకాశ కల్పించడానికీ చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికా రచయితలు సంకల్పించారు.

చతుర్థ ప్రణాళికా కాలంలో ఈ కార్యక్రమాలకు కొత్తరూపాన్ని యివ్వడానికి తలపెట్టారు. చిన్న తరహా పరిశ్రమలు. గ్రామ పరిశ్రమలు వృత్తి చేసే వారుకులు పనిముట్లు నిత్యవాడకానికి అవసరమైనవే. ఈ వరకుల ఉత్పత్తిని పెంపొందిస్తే, అటు రైతుకూ, యిటు వాడకదారుకీ కూడ మేలు జరుగుతుంది.

చిన్నతరహా పరిశ్రమల రంగం 1960-61లో 17.5 మిలియన్ల మందికి జీవనోపాధి కల్పించింది. 1965-66నాటికి సుమారు 20 మిలియన్ల మందికి ఉపాధి సౌకర్యాలు కల్పించబడ్డాయి. 1970-71 నాటికి 24.5 మిలియన్ల మందికిఉపాధిసౌకర్యాలనుకల్పించగలదని అశించబడుచున్నది. చేనేత ఖద్దరువస్త్రాల ఉత్పత్తి 1950-51 లో సుమారు 911మిలియన్ల మీటర్లు కాగా, తర్వాత 15 ఏళ్ళలో వాటి ఉత్పత్తి 3146మిలియన్ల మీటర్లు. రానున్న ఐదేళ్ళలో వాటి ఉత్పత్తి 4572 మిలియన్ల మీటర్లకు పెంపొందగలదు. 1970-71 నాటికి మిల్లు వస్త్రాల ఉత్పత్తి లక్ష్యం 5486మిలియన్ల మీటర్లు. దేశ జనాభాలో ప్రతిఐదుగురిలో ముగ్గురికి వస్త్రాలు చిన్నతరహా పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రభుత్వానికి అవసరమైన వాడకం వస్తువులకొనుగోలు 1957లో 600,000 రూపాయలు కాగా, 1960-61 నాటికి రు.31.88 కోట్లు. 1965-66 లో రు. 21 84 కోట్లకు పెరిగాయి.

ఈ పరిశ్రమలలో ఉత్పత్తయిన సరుకుల విదేశ ఎగుమతి కూడ పెరిగింది. చేతయారీ వస్తువులు పీచువస్తువులు చేనేత వస్త్రాలు, పట్టువస్త్రాల ఎగుమతి విలువ 1950-51లో రు. 22 కోట్లు, 1960-61లో రు. 25 కోట్లు, 1965-66లో రు.

ఎన్నికల తర్వాతనే నాయకత్వపోటీ గురించి ఆలోచన

మొరార్జీదేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 1 (యు ఎన్.ఐ)

జనరల్ ఎన్నికలలో గెలిచినపక్షపు అభిప్రాయాలను గమనించిన తరువాతనే తాను పార్లమెంటరీపార్టీ నాయకత్వానికి పోటీచేసే విషయం గురించి ప్రకటిస్తానని శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు.

శ్రీ దేశాయితో యు ఎన్ ఐ విలేఖరి జరిపిన ఇంటర్వ్యూలో ఆయన అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో ఆయన సంబంధాలు. కేంద్ర మంత్రి వర్గంలో ఆయనను చేర్చుకోవడం సమస్యపై తలెత్తిన వివాదం, కాంగ్రెసేతరుడు శ్రీ కృష్ణమీనన్ నిష్క్రమణ, సంత్‌ఫతేసింగ్ కోరికలపై నిర్ణయం చేయడం మొదలైన అనేక విషయములపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ గెలవకపోవడం అందరికీ తెలిసిందేనని, అయితే వారిలో అత్యధిక సంఖ్యాకులు గెలుస్తారని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ పార్టీకి లోకసభలో కొద్ది మెజారిటీ మాత్రమే లభిస్తుందన్న అభిప్రాయాన్ని తాను, అంగీకరించనని ఏదైనా అసాధారణపరిణామం సంభవిస్తే తప్ప పరిపాలనా నిర్వహణకు అవసరమైన మెజారిటీ తప్పక లభిస్తుందని తనకు సంపూర్ణంగా నమ్మకం ఉన్నదనీ ఆయన అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో మాత్రంపరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉన్నా మొత్తంమీద అనేక రాష్ట్రాలలో కాంగ్రెసుకు మంచి మెజారిటీ లభిస్తుందని తాను విశ్వసిస్తున్నానని ఆయన చెప్పారు.

జనరల్ ఎన్నికల తరువాత ప్రజలు కోరితేనే తాను పార్టీ నాయకత్వానికి పోటీ చేస్తానని ఆయన చెప్పారు. ఈ విషయంలో ఇప్పుడు ఏదీ చెప్పినా ఊహాగానమే అవుతుందనీ, దీని గురించి తరువాత నిర్ణయించుకోవడమే మంచిదనీ ఆయన అన్నారు.

శ్రీ కామరాజ్‌తో తనకు వ్యక్తిగత విభేదా లేవీ లేవనీ, నిజానికి కాంగ్రెసు పార్టీ, ప్రభుత్వం, దేశానికి సంబంధించి అనేక ప్రధాన సమస్యలపై తామిద్దరి అభిప్రాయాలు ఒకే విధంగా ఉన్నాయనీ శ్రీ దేశాయి చెప్పారు.

తనకంటే ప్రధానికే ఎక్కువ సన్నిహితులైన కొందరు తనను మంత్రివర్గంలో చేర్చుకోవాలని ప్రధానిని ఒత్తిడి చేస్తామని తనతో చెప్పారనీ, ఇది అపార్థాలకు దారితీస్తుంది గనుక ఈ విషయంపై అమే స్వయంగా ఆలోచించాలి గాని ఇతరులెవ్వరూఅమోదించనను గురించి మాట్లాడవద్దని తాను కోరానని ఆయన అన్నారు

సంత్‌ఫతేసింగ్ కోరికలపై ప్రధాని తిరుగు చెప్పడమనే విషయం ప్రభుత్వం చేసిన సూచనకాదు. సంత్ నిరాహార దీక్షను విరమింప జేయాలన్న ఆతురత గల వారే ఈ ప్రతిపాదన తెచ్చారనీ ఆయన అన్నారు నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఫతేసింగ్ అంగీకరిస్తే ప్రధాని తిరుగు చెప్పడానికి ప్రభుత్వం అంగీకరించింది. తనకు లిఖితపూర్వకమైన హామీ ఉన్నదని ఫతేసింగ్ చెప్పితే, అది కేవలం అనధికారికమైంది, ప్రభుత్వం దానికి ఎంతమాత్రం బాధ్యతవహించదు అని శ్రీ దేశాయి చెప్పారు.

దేశంలో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి సంతోషదాయకంగా లేదనీ, ఇది చాలా మందిని బాధిస్తున్న విషయమనీ. అయినా దీనికి నివారణోపాయం లేకపోలేదనీ ఆయన చెప్పారు. ప్రభుత్వం సరియైన, కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుందనీ తాను నమ్ముతున్నాననీ, అయినా ఇవి ఎన్నికలకు ముందే సాధ్యంకాదనీ ఆయన చెప్పారు

ప్రధానిగా తనను పునర్వ్యవస్థీకరించే సమస్యను పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ కృష్ణమీనన్ కాంగ్రెస్‌నుండి నిష్క్రమించడం విచారకరమనీ ఆయన టికెట్ వ్యవహారాన్ని ప్రతిష్ఠకు సంబంధించిన సమస్యగా భావించకుండా మరొక నియోజకవర్గమేదైనా ఎన్నుకొని ఉంటుతాను సంతోషించే వాడినని ఆయన చెప్పారు.

కేంద్ర ఎన్నికల సంఘంలో శ్రీ మీనన్‌కు టికెట్ ఇవ్వాలని ఏ సభ్యుడు అంత గట్టిగాచెప్పలేదనిఆయన అన్నారు. మీరు ప్రధాని అయితే పిర్యాటు చేయదలచుకొన్న మంత్రివర్గంలో శ్రీ మీనన్ పేరుకూడా చేర్చించండికదా అని ప్రశ్నించగా, తాను అలాంటి ఆలోచనలు చేసేవాడినికానని శ్రీ దేశాయి సమాధానమిచ్చారు.

అమ్మకమునకు

రాజ్‌భవన్ మెయిన్ రోడ్‌లో వ్యాపార భవనానికి గాని లేక నివాస భవనానికిగాని యోగ్యంగా వుండే భవనాన్ని నిర్మించడానికి అనువైన 8640 చ.గ. అందమైన ప్లాటు అమ్మకానికి గలదు, రేటు రు. 50/ గాని ఆ సమీపంలో గాని, వగలు 10 మొదలు 5 గంటల మధ్య 38157 నెంబరుకు ఫోను చేయండి.

(ఆర్–5167)

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన

స్త్రీపురుషులకుశుభవార్త

ఈ దినమే 24 గంటలలో 24 సంవత్సరాతవ్యాధులైన తమ నశించిన శరీర ఆరోగ్యము తిరిగి పూర్వోన్నత శరీరము పొందవలెనన్న విశ్వసనీయత కెక్కిన 24 సంవత్సరాల అనుభవము కల్గిన డాక్టర్ రాసాగారితో కలిసి సంతృప్తికర ఆరోగ్య జ్యోతి పొందండి. వ్యాధి ఏ కారణమువల్ల వచ్చినా సరే నపుంసకత్వానికి హస్తప్రక్షాళనానికి నిద్రస్కలనము వీర్య స్కలనము అపుళకి మూరుశాతం నమ్మకంతో చికిత్సపొందండి నరముల బలహీనత (పైల్స్) ఒక వారములో నివారణ. ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు డా॥ రాసా శ్రద్ధతోపరిశీలించగలరు. అత్యుత్తమమైన వైద్యసలహా నివ్వగలరు. తిక్కితోకూడా చికిత్స జరుపబడును. అన్ని చికిత్సలు రహస్యముగా నుంచబడును.

నోటు:– ఏ మనుష్యునికైనా శరీరముపై తెల్లని పూత పూసియున్నచో అది నమ్మకముతో కాగుచేయబడును. స్త్రీ గుప్త వ్యాధి ఐదు రోజులలో మాత్రము కాగుచేయబడును.

మేనేజర్ రాసా క్లినిక్

పై. యం. సి. ఎ. బస్ స్టాండు ఎదుట నారాయణగూడ హైదరాబాద్–A.P.

మొదటి తారీఖున క్రమంగా పొదువు చేయండి

పోస్టు ఆఫీసులో ఒక క్యూ లేటవ్ టైమ్ డిపాజిట్ అకౌంటును తెరవండి.

డిపాజిట్లు రాబడి పన్ను తగ్గింపులు వుంటాయి. ఆకర్షవంతమయిన వడ్డీ లేని లాభాలు.

జాతీయ పొదువు ఉద్యమ సంస్థ

DA-66/191

దున్నేవానికే భూమి

ఎన్నికల ప్రణాళికలో డి. యం. కె. హామీ

మద్రాసు, జనవరి 1 (యు.ఎన్.ఐ)

వచ్చే జనరల్ ఎన్నికలలో తనకు అనుకూలంగా ఓటుచేస్తే దున్నేవానికి భూమి సమకూర్చగలమనీ రైతులకు రుణవిముక్తికలిగించగలమనిరాష్ట్రంలో కార్యకాయితమైన ప్రభుత్వాన్ని నెలకొల్పగలమనీ మద్రాసులోని ప్రధాన ప్రతిపక్షం ద్రవిడ మున్నెట్ర కజగం ఎన్నికల ప్రణాళికలో రాష్ట్ర ఓటర్లకు వాగ్దానం చేసింది.

జ్యాంకులు బస్సు రవాణా సినిమా థియేటర్లు జాతీయకరణకు. హిందీ ప్రాబల్యం తగ్గించడానికి కృషిచేస్తామని డి.ఎం.కె. తన ఎన్నికల ప్రణాళికలో తెలిపింది. డి.ఎం.కె. కార్యదర్శి శ్రీ సి.ఎన్. అన్నాదురై నేడు ఇక్కడ జరిగిన డి. ఎం. కె. రాష్ట్రమహాసభలో డి.ఎం.కె. ఎన్నికల ప్రణాళికల ప్రణాళికను విడుదల చేసారు. కొత్తగాసంస్థాపైన 7 ప్రతిపక్షాల ఐక్య సంఘటనకు ఎన్నికలలో విజయం చేకూరకలదనీ, రాష్ట్రంలో సుపరిపాలనకుఅవకాశమేర్పడగలదని ఆశిస్తున్నామన్నారాయన. రాష్ట్రంలో ఏర్పాటైన ప్రతిపక్షాల కూటమికి నాయకత్వం వహిస్తున్న ద్రవిడ మున్నెట్ర కజగం తన ఎన్నికల ప్రణాళికలో దున్నేవానికి భూమి యివ్వగలమని, ఆహారోత్పత్తి పెంచడానికి తగు చర్యలు గైకొనగలమనీ, అధిక ధరలను అదుపుచేయడానికి చర్యలు తీసుకొంటామని హామీయిచ్చింది.

